ప్రజాశక్తి

బుధవారం 21 డిసెంబర్ 2022

5

విజయనగరం

ఉపాధ్యాయ బదిలీలకు 4242 దరఖాస్తులు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి ఉమ్మడి జిల్లాలో 4242 దరఖాస్తులు జిల్లా విద్యా శాఖ కార్యాలయానికి అందాయి. వీటిని జిల్లా విద్యాశాఖ అధికారులు పరిశీలించారు. బొబ్బిలి డివిజన్‌లో 2077 దరఖాస్తులు రాగా, విజయనగరం డివిజన్‌లో 2165 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో బొబ్బిలిఓ 716, విజయనగరం డివిజన్ నుంచి 1511 దరఖాస్తులను అధికారులు పరిశీలించి ఆమోదించారు. మిగిలిన దరఖాస్తులను పరిశీలిస్తున్నట్లు జిల్లా విద్యా శాఖ అధికారి బి. లింగేశ్వర రెడ్డి తెలిపారు.

వరి నూర్పులను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

రైతు పంట పండింది..

- 4.63 లక్షల టన్నుల దిగుబడి అంచనా
- రికార్డు స్థాయిలో ఎకరాకు 2,110 కిలోలు
- ఆర్‌బికెల్లో ధాన్యం కొనుగోళ్లు

ప్రజాశక్తి-విజయనగరం

ప్రకృతి అనుకూలత, ప్రభుత్వ సంపూర్ణ సహకారంతో ఈ ఏడాది ఖరీఫ్‌లో రైతుల పంట పండింది. వరి సాగు విస్తీర్ణంతోపాటు దిగుబడి గణనీయంగా పెరిగింది. సగటు వరి దిగుబడిలో జిల్లాలో కొత్త రికార్డులు నమోదవుతున్నాయి. ఒకవైపు జిల్లా వ్యాప్తంగా వరి నూర్పిళ్లు జరుగుతుండగా, మరోవైపు ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైంది.

ఖరీఫ్‌లో వరి సాగు విస్తీర్ణం జిల్లాలో గణనీయంగా పెరిగింది. ఖరీఫ్ సాధారణ సాగు విస్తీర్ణం 2లక్షల 27వేల ఎకరాలు కాగా, ఈ ఏడాది 2,32,360 ఎకరాల్లో సాగయ్యింది. దీనికి వాతావరణం కూడా అనుకూలించింది. ఈ ఖరీఫ్ సీజనులో ఆగస్టు, నవంబరు మినహా, మిగిలిన నాలుగు నెలల్లో కూడా అధిక వర్షపాతం నమోదయ్యింది. రైతులకు ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం లభించింది. విత్తనాలు, ఎరువుల కోసం రైతులు ఎక్కడా ఎదురుచూడాల్సిన పరిస్థితి లేకుండా, ముందుగానే సరపడా స్టాకును జిల్లా యంత్రాంగం సిద్ధం చేసి అందించింది. ఎంటియు 1121, సంపద స్వర్ణ, ఎంటియు 1064, ఎంటియు 7029, బిపిటి 3291, బిపిటి 5204 తదితర రకాల వరి పంటను ఈ ఏడాది రైతులు ఎక్కువగా సాగు చేశారు. గత ఐదేళ్లతో పోలిస్తే, ఈ ఏడాది సకాలంలో పంటలు సాగు చేయడం విశేషంగా చెప్పవచ్చు.

4.63 లక్షల మెట్రిక్ టన్నులు అంచనా

ఖరీఫ్ సాగు విస్తీర్ణం పెరగడంతోపాటు, సగటు దిగుబడి కూడా ఈ ఏడాది గణనీయంగా పెరిగింది. ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న పంటకోత ప్రయోగాల్లో ఇది స్పష్టమయ్యింది. జిల్లా వ్యాప్తంగా 2,024 పంట కోత ప్రయోగాలను నిర్వహించాల్సి ఉండగా, ఇప్పటివరకు 1,835 ప్రయోగాలు పూర్తి అయ్యాయి. సగటున ఎకరాకు 2,110 కిలోలు (26 బస్తాలు) ఉత్పత్తి వస్తుందని లెక్కగట్టారు. గత ఏడాది ప్రతికూల వాతావరణం కారణంగా సగటున ఎకరాకు 1,771 కిలోలు ఉత్పత్తి మాత్రమే నమోదయ్యింది. ముఖ్యంగా ఈ ఏడాది నెల్లిమర్ల, చీపురుపల్లి, మెరకముడిదాం, గుర్ల, విజయనగరం, దత్తిరాజేరు తదితర మండలాల్లో రికార్డు స్థాయిలో పంట దిగుబడి నమోదయ్యింది. అక్టోబరు, నవంబరు నెలల్లో ప్రకృతి సంపూర్ణ సహకారంతో ఇది సాధ్యపడింది. దీంతో ఈ ఏడాది ఖరీఫ్‌లో విజయనగరం జిల్లాలోని 27 మండలాల్లో మొత్తంగా సుమారు 4లక్షల, 63 వేల, 128 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయ, ప్రణాళికా శాఖలు అంచనా వేశాయి. ఇకెవైసి చేయించుకోని రైతులు కూడా కొంతమంది ఉండటంతో, ఇది మరో 20 మెట్రిక్ టన్నుల వరకు పెరిగే అవకాశాలున్నాయి.

ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్లు

ఒకవైపు పంట నూర్పిళ్లు జోరుగా జరుగుతుండగా, మరోవైపు ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఊపందుకుంది. జిల్లా వ్యాప్తంగా 510 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించగా, ప్రస్తుతం 485 కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఈ కేంద్రాల ద్వారా ఇప్పటివరకు సుమారు 35వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. గోనె సంచుల సరఫరా నుంచి రవాణా ఏర్పాట్లను కూడా ప్రభుత్వమే నిర్వహిస్తోంది. కొనుగోలు చేసిన ధాన్యానికి 21 రోజుల్లో డబ్బు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

కొనుగోలు కేంద్రాలను సంప్రదించాలి

రైతులు తాము పండించిన ధాన్యాన్ని విక్రయించేందుకు, దగ్గరలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ముందుగా సంప్రదించాలి. అక్కడి సిబ్బంది సూచనలకు అను గుణంగా ధాన్యాన్ని కేంద్రానికి తరలించాలి. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు సాధారణ రకానికి రూ.2,040, ఎ-గ్రేడ్‌కు రూ.2,060గా మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించింది. ఎట్టి పరిస్థితిలోనూ దళారులు, మిల్లర్ల వద్దకు వెళ్లవద్దు. ఎక్కడా వీరి ప్రమేయం లేకుండా, కొనుగోలు ప్రక్రియను అత్యంత పటిష్టంగా, పారదర్శకంగా చేపడతాం.

కలెక్టర్ ఎ.సూర్యకుమారి

పెరిగిన వరి సాగు విస్తీర్ణం

సంవత్సరం	సాగు విస్తీర్ణం (హెక్టార్లు)
2022-23	92,944
ఉమ్మడి జిల్లాలో	
2021-22	1,27,872
2020-21	1,18,868
2019-20	1,19,380
2018-19	1,21,499
2017-18	1,22,659
2016-17	1,22,205
2015-16	1,24,275
2014-15	1,18,950

పెరిగిన వరి దిగుబడి

సంవత్సరం	కేజీలు (ఎకరాకు)	దిగుబడి (మె.టన్నులు)
2022-23	2,110	4,63,128
ఉమ్మడి జిల్లాలో		
2021-22	2,004	6,32,966
2020-21	1,770	5,19,691
2019-20	1,974	5,82,336
2018-19	1,413	4,24,153
2017-18	1,807	5,47,607
2016-17	1,893	5,71,553
2015-16	1,791	5,49,917
2014-15	1,602	4,70,685

గుర్తింపు కార్డులు అందజేస్తున్న పరిశీలకులు అహ్మద్‌బాబు

ఓటు తిరస్కరణకు కారణం తెలపాల్సిందే

ఓటరు జాబితా నమోదు పరిశీలకులు అహ్మద్ బాబు

ప్రజాశక్తి-విజయనగరం

ఓటు నమోదు ప్రక్రియలో భాగంగా అన్ని రకాల ఫారాలకు సంబంధించిన వివరాలను సరిగ్గా నమోదు చేయాలని, ఓటు తిరస్కరణకు స్పష్టమైన కారణాలను తెలపాల్సిందేనని ఓటరు జాబితా నమోదు పరిశీలకులు అహ్మద్ బాబు ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం సాయంత్రం ఆయన కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఇఆర్‌ఒలు, ఎఇఆర్‌ఒలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. 18 నుంచి 19 సంవత్సరాల వయసు గల ఓటర్లుగా నమోదు చేయడం, బూత్ స్థాయిలో తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలపై సమీక్షించారు. ఫారం-6, ఫారం-7, 8 దరఖాస్తులకు ఆమోదించిన, తిరస్కరించిన కారణాలను స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు జరిగిన ప్రక్రియను ఆయన వివిధ స్థాయిల అధికారుల లాగిన్‌లు ఓపెన్ చేసి పరిశీలించారు. బిఎల్‌ఒ స్థాయిలో ప్రక్రియ పారదర్శకంగా, కచ్చితంగా జరిగితే పై స్థాయిలో సమస్యలు ఉండవని, వాటిని సరి చూసుకోవాలని సూచించారు. సంక్రాంతి సెలవుల్లో విద్యార్థులు, వలస కార్మికులు స్వగ్రామాలకు వస్తారు కాబట్టి బిఎల్‌ఒలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలువురు బిఎల్‌ఒలకు అహ్మద్ బాబు చేతుల మీదుగా గుర్తింపు కార్డులు అందజేశారు. సమావేశంలో భాగంగా ఇప్పటి వరకు జిల్లాలో చేపట్టిన చర్యల గురించి జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి వివరించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ తో పాటు, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, డిఆర్‌ఒ ఎం.గణపతిరావు, ఈఆర్వోలు, ఎఇఆర్‌ఒలు పాల్గొన్నారు.

ఓటు నమోదులో తప్పులు దొర్లకుండా చూసుకోండి

ఓటు నమోదు ప్రక్రియలో తప్పులు దొర్లకుండా చూసుకోవాలని, అత్యంత కచ్చితత్వంతో కూడిన వివరాలను నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి పేర్కొన్నారు. ఓటరు జాబితా పరిశీలకులు పర్యటన అనంతరం మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆమె జిల్లా అధికారులతో ప్రత్యేకంగా సమావేశ మయ్యారు. ఓటు నమోదు ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశంపై పూర్తి అవగాహన కలిగిన ఉండాలని సూచించారు. ఓటుకు ఆధార్ అనుసంధానం 100 శాతం పూర్తి కావాలని చెప్పారు. ఆన్‌లైన్‌లో వచ్చే ఫిర్యాదులకు సరైన పరిష్కారం చూపాలని పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, డిఆర్‌ఒ ఎం.గణపతిరావు, ప్రత్యేక ఉప కలెక్టర్లు, ఇఆర్‌ఒలు పాల్గొన్నారు

విజేతగా నిలిచిన జట్టుకు నగదు బహుమతి, ట్రోఫీని అందిస్తున్న వైసిపి నాయకులు అవనాపు విక్రమ్

జగనన్న ప్రీమియర్ లీగ్ విజేత పూల్‌బాగ్ పైరేట్స్

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా వైసిపి నాయకులు అవనాపు విక్రమ్ ఆధ్వర్యాన నిర్వహించిన జగనన్న ప్రీమియర్ లీగ్ విజేతగా పూల్‌బాగ్ పైరేట్స్ జట్టు విజేతంగా నిలిచింది. హోరా హోరీగా సాగిన ఉత్కంఠ పోటీలో పూల్‌బాగ్ పైరేట్స్ జగనన్న ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ట్రోఫీ నీ సొంతం చేసుకున్నారు. మంగళవారం స్థానిక అయోధ్య మైదానం లో జరిగిన ఫైనల్స్‌లో పవర్ తండర్స్ పూల్ బాగ్ పైరేట్స్ తలపడగా మొదటి బ్యాటింగ్ చేసిన పూల్ బాగ్ పైరేట్స్ నిర్ణీత 12 ఓవర్లలో 88 పరుగులు సాధించారు. 89 పరుగుల విజయ లక్ష్యంతో బరిలో దిగిన పవర్ తండర్స్ 67 పరుగులకే ఆల్ అవుట్ అయి 21 పరుగులు తేడాతో ఓటమి చవిచూశారు. ఉదయం జరిగిన మొదటి సెమీఫైనల్‌లో బిసి స్నాచర్స్ పవర్ తండర్స్ తలపడగా పవర్ తండర్స్ 10 వికెట్ల తేడాతో విజయం సాధించి ఫైనల్స్ చేరుకున్నారు. రెండో సెమీఫైనల్ లో పోల్బాగ్ పైరేట్స్ అంబేద్కర్ లెవెన్స్ తలపడగా మొదటి బ్యాటింగ్ చేసిన 95 పరుగు లు చేయగా అంబేద్కర్ లెవెన్స్ నిర్ణీత ఓవర్ లో 95 పరుగులు చేయడంతో మ్యాచ్ టైగా ముగిసింది సూపర్ ఓవర్ లో పోటీపడ్డాయి మొదటి బ్యాటింగ్ చేసిన పూలుబాగ్ పైరేట్స్ 14 పరుగులు చేయగా అంబేద్కర్ లెవెల్స్ ఐదు పరుగులకు రెండు వికెట్లు కోల్పోయింది దీంతో పూల్ బాగ్ పైరేట్స్ ఫైనల్స్ చేరుకుంది.అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

మదనాపురం సచివాలయాన్ని సందర్శించిన కలెక్టర్

ప్రజాశక్తి-గంట్యాడ

మండల పరిధిలోని మధనాపురం గ్రామ సచివాలయాన్ని కలెక్టర్ ఎ. సూర్యకుమారి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఇటీవల కాలంలో ప్రజల నుంచి వచ్చిన సర్వీస్ రిక్వెస్టుల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రగతి నివేదికలను, హాజరు పట్టీలను తనిఖీ చేశారు. ఓటుకు ఆధార్ అనుసంధానం, ఓటర్ల జాబితా సవరణ, ఇళ్ల నిర్మాణాల ప్రగతి, సర్టిఫికేట్ల జారీ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ సమయ పాలన పాటించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సత్వర సేవలందించాలని సచివాలయ ఉద్యోగులకు కలెక్టర్ సూచించారు. ఆమె స్థానిక మండల రెవెన్యూ, పంచాయతీ రాజ్ అధికారులు తదితరులు ఉన్నారు.

టిడిపి బిసి సెల్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శిగా వేచలపు

ప్రజాశక్తి-విజయనగరం రూరల్

టిడిపి బిసి సెల్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శిగా వేచలపు శ్రీనివాసరావు నియమితులయ్యారు. మండలంలోని రాకోడు ఎంపిటిసి సభ్యుడిగా శ్రీనివాసరావు ప్రస్తుతం పదవిలో ఉన్నారు. ఆయన నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో తుగ్లక్ పాలన

టిడిపి నాయకులు బుద్దా వెంకన్న

ప్రజాశక్తి-విజయనగరం కోట

రాష్ట్రంలో తుగ్లక్ పాలన సాగుతోందని ఉత్తరాంధ్ర జోనల్ కోఆర్డినేటర్ బుద్దా వెంకన్న, పొలిట్‌బ్యూరో సభ్యులు పి.అశోక్‌గజపతిరాజు విమర్శించారు. ఈనెల 21, 22, 23 తేదీల్లో జిల్లాలో చంద్రబాబునాయుడు పర్యటన నేపథ్యంలో జిల్లాకు వచ్చిన బుద్దా వెంకన్న మంగళవారం అశోక్‌బంగ్లాలో విలేకర్లతో మాట్లాడారు. ఈ మూడున్నరేళ్ల నుంచి తుగ్లక్ పాలన, ప్రజలను హింసించే రాజు పులకేశి పాలన సాగిస్తున్న ముఖ్య మంత్రి జగన్ చరిత్ర లో మిగిలిపోతారన్నారు, ప్రజల నుంచి వచ్చిన ఈ రాష్టానికి ఇదేమి కర్మ స్లొగాన్ తో చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని ప్రజలంతా విజయవంతం చేయాలని కోరారు. ఈ మూడున్నరేళ్లలో జగన్మోహన్‌రెడ్డి ఉద్యోగాలను భర్తీ చేయకుండా నిరుద్యోగుల ఆశలపై నీళ్ల చల్లారన్నారు. సమావేశంలో పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున, విశాఖ ఎమ్మెల్యే గణబాబు , ఎమ్మెల్సీ సత్యనారాయణ రాజు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి అదితి గజపతి రాజు. ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, కార్యనిర్వాహక కార్యదర్శి మహంతి చిన్నంనాయుడు , రాష్ట్ర కార్యదర్శి కర్రోతు బంగార్రాజు, మండల పార్టీ అధ్యక్షులు బొద్దుల నర్సింగరావు, మాజీ ఎంపిపి కంది చంద్రశేఖర్, కర్రోతు నర్సింగరావు గారు, కర్రోతు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సభా స్థలాన్ని పరిశీలిస్తున్న టిడిపి నాయకులు బుద్దా వెంకన్న, బేబినాయన తదితరులు

అవినీతికి కేరాఫ్ వైసీపీ నేతలు

బొబ్బిలి : రాష్ట్రంలో అవినీతికి కేరాఫ్‌గా వైసిపి నేతలు నిలుస్తారని బుద్దా వెంకన్న ఆరోపించారు. చంద్రబాబు బహిరంగ సభ స్థలాన్ని మంగళవారం పరిశీలించారు. అనంతరం కోటలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, విజయనగరం ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి చేసిన అవినీతి ఎవరూ చేసి ఉండరన్నారు. వీరంతా టిడిపి నాయకులపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు పూర్తి చేయడంలో వైసిపి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. మాజీమంత్రి సుజయకృష్ణ రంగారావు మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలాది మంది పేదలకు సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. చంద్రబాబు పర్యటనను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇంఛార్జి బేబినాయన, ఆర్‌పి భంజ్ దేవ్, తదితరులు ఉన్నారు.

చెరువులో పడి రైతు మృతి

ప్రజాశక్తి-బొబ్బిలి రూరల్

మండలంలోని రంగరాయపురం సమీపంలోగల చెరువులో పడి రైతు ఉడుముల అప్పచ్చి మృతి చెందాడు. రంగరాయపురం గ్రామానికి చెందిన అప్పచ్చి చెరువులో గోగు కర్రలను ఊర బెట్టాడు. గోగు కావును ఒడ్డుకు చేర్చేందుకు చెరువులోకి వెళ్లిన అప్పచ్చి ప్రమాదవశాత్తు ఊబిలో క ఊరుకుపోయి గల్లంతయ్యాడు. ఎప్పటికి ఒడ్డుకు రాకపోవడంతో కుటుంబ సభ్యులు గుర్తించి చెరువులో గాలించగా ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో జగన్నాధపురం గ్రామానికి చెందిన జాలర్లు చేరుకుని గాలించి మృతదేహాన్ని బయటకు తీశారు. కుటుంబ పెద్దదిక్కు మరణించడంతో కుటుంబ సభ్యులు, బంధువులు విలపిస్తున్నారు.

మట్టి తవ్వకాలపై దర్యాప్తు

బొబ్బిలి : మట్టి అక్రమ తవ్వకాలపై మైనింగ్, రెవెన్యూ అధికారులు ఉమ్మడిగా దర్యాప్తు చేశారు. 'రెచ్చిపోతున్న మట్టి మాఫియా' శీర్షికన సోమవారం ప్రజాశక్తిలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఎం.బూర్జవలస, గున్నతోటవలస, మెట్టవలస, గ్రోత్ సెంటర్, రామన్నదొరవలస వద్ద చెరువులు, భూములను పరిశీలించారు. అక్రమ మట్టి తవ్వకాలపై కఠిన చర్యలు తీసుకుంటామని మైనింగ్ ఎడి జయప్రకాష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, రాయల్టీ ఇన్స్పెక్టర్ వెంకట శ్రీనివాసరావు హెచ్చరించారు. అనుమతులు లేకుండా మట్టి తవ్వితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ముగిసిన విద్యుత్ పొదుపు వారోత్సవాలు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఈనెల 14 నుంచి ప్రారంభమైన విద్యుత్ పొదుపు వారోత్సవాలు మంగళవారంతో ముగిశాయి. వారం రోజులు పాటు విద్యుత్ పొదుపు చేయడం వల్ల ఉపయోగాలు, భవిష్యత్ అవసరాల గురించి వారోత్సవాల్లో భాగంగా ప్రదర్శనల ద్వారా, వ్యాసరచన, వకృత్వ పోటీలు, సెమినార్లు ద్వారా వివరించారు. ముగింపు కార్యక్రమంలో బాగంగా ఎపిఇపిడిసిఎల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ పి.నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యుత్ పొదుపు జీవితంలో భాగంగా ఉండాలన్నారు. నేడు విద్యుత్ పొదుపు చేయడం అంటే పర్యావరణాన్ని కాపాడటమే కాకుండా, భవిష్యత్ తరాలకు మంచి భవిష్యత్ ఇచ్చిన వారం అవుతుమన్నారు. అనవసరంగా బల్బులు, లైట్లు, ఎసిలు వాడటం మానుకోవా లన్నారు. విద్యుత్ ఎంత ఉపయోగమూ అంతే ప్రమాదం కూడా ఉంది కాబట్టి జాగ్రత్తగా వాడలన్నారు. అనంతరం వివిధ పాఠశాలల్లో జరిగిన వకృత్వ, పెయింటింగ్, వ్యాసరచన, డిబేట్ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఇఇ నాగిరెడ్డి, కృష్ణమూర్తి, విద్యుత్ శాఖ డిఇలు, ఎడిఇలు, సిబ్బంది పాల్గొన్నారు.

గడప గడపకూ కోలగట్ల

ప్రజాశక్తి-విజయనగరంటౌన్

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సంబరాల్లో భాగంగా మంగళవారం బుచ్చన్న కోనేరు చుట్టూ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మొక్కలు నాటారు. కోనేరు ప్రాంతం చుట్టూ ఆహ్లాదకర వాతావరణ నెలకొనే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆ ప్రాంత డివిజన్ ప్రజలతో మాట్లాడుతూ ప్రజలు కూడా కోనేరు ప్రాంతాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా ఉందన్నారు. డివిజన్ కార్పొరేటర్ కంటు భుక్త తవిటి రాజు, పార్టీ నాయకులు కనకల కృష్ణ మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా బుచ్చన్న కోనేరు ప్రాంతం మురికి కూపంగా, దుర్గంధ పూరిత వాతావరణం నెలకొని ఉండేదని అన్నారు. డిప్యూటీ స్పీకర్ చొరవతో బుచ్చన్న కోనేరు ప్రాంతాన్ని అభివృద్ధి చేశారన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీమతి ఇసరపు రేవతి దేవి, జిల్లా అటవీ శాఖ అధికారులు, నగరపాలక అధికారులు, జోనల్ ఇంఛార్జి కాళ్ల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన డిప్యూటీ స్పీకర్

నగరంలోని 37వ డివిజన్ బిసి కాలనీలో కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పాల్గొన్నారు. ఇంటింటికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాల అమల తీరును కోలగట్ల అడిగి తెలుసుకున్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ప్రత్యేకంగా ప్రజల కష్టసుఖాలను అడిగి తెలుసుకుంటున్నారన్నారు. స్థానిక సమస్యలను విని వెంటనే పరిష్కరించే దిశగా అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి సూచనల మేరకు గడపగడపకు కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళుతూ లబ్ధిదారులకు అందుతున్న పథకాలను తెలుసుకున్నారు. స్థానిక కార్పొరేటర్ కడియాల రామకృష్ణ, డిప్యూటీ మేయర్ రేవతి దేవి, ఆయా శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

క్షయ రోగుల గుర్తింపునకు ఇంటింటి సర్వే

విజయనగరం : జిల్లాలో క్షయ రోగులను గుర్తించేందుకు క్షయ నివారణ విభాగం ఆధ్వర్యాన ఇంటింటి సర్వే ప్రారంభమైంది. గత ఏడాది జిల్లా స్థాయి వార్షిక సర్వేలో జిల్లాలో 20 శాతం క్షయ కేసులను తగ్గించినందుకు కాంస్య పథకం వచ్చింది, ఈ ఏడాది 40శాతం కేసులును తగ్గించి రజత పథకానికి జిల్లాను గుర్తించారు. ఈ సర్వే జిల్లా మొత్తం గా 10 టీములను గుర్తించారు. విజయనగరంలో 5వ వార్డు, గజపతినగరం, బుడతనాపల్లి రాజేరు, శంగవరపు కోట పరిధిలో వసాది గ్రామం, నెల్లిమర్ల పరిధి తిమ్మాపురం, భోగాపురం పరిధి పోలిపల్లి, బాడంగి పరిధిలో గర్భాం, చీపురుపల్లి పరిధి లో కొండలక్ష్మీపురం, కొత్తవలస పరిధి లో చీపురువలస, బొబ్బిలి పరిధిలో బుశాయవలస, రాజాం పరిధిలో వార్డు-10 పరిసరాలలో క్షయవ్యాధి వార్షిక సర్వే చేపట్టారు.

క్షమాపణ చెప్పి చంద్రబాబు పర్యటించాలి

వైసిపి జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

జిల్లా పర్యటనకు వస్తున్న చంద్ర బాబు నాయుడు ముందుగా జిల్లా ప్రజలకు క్షమాపణ చెప్పి పర్యటన చేయాలని జిల్లా వైసిపి అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక జెడ్‌పి కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు 2019లో అధికారం కోల్పోయిన తర్వాత జిల్లాకు వస్తున్న సందర్భంగా ప్రజలకు క్షమాపణ చెప్పి రావాలని కోరారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ఈ ప్రాంత ప్రయోజనాల కోసం ఏమి చేశారని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేశారన్నారు. వైద్య కళాశాల జిల్లాలో ఏర్పాటు చేస్తామని అసెంబ్లీ వేదికగా హామీ ఇచ్చి ఏమి చేసారో చెప్పాలన్నారు. కేవలం ఎన్నికలు కోసం జీఓ ఇచ్చి కనీసం భూ సేకరణ చేయలేదన్నారు. తాము ఇచ్చిన హామీ మేరకు త్వరిత గతిన వైద్య కళాశాల పనులు జరుగుతున్నాయని, వచ్చే ఏడాది దాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. జెఎన్‌టియును గురజాడ యూనివర్సిటీగా చేసిన ఘనత వైసిపిదేనని అన్నారు. న్యాయవ్యవస్థలో కేసులు తొలగించుకొని ఎయిర్‌పోర్టు శంకుస్థాపనకు సిద్ధమవుతున్నామని తెలిపారు. అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీ లు ఏమి నెరవేర్చారో చెప్పి, మోసం చేసిన జిల్లా ప్రజలకు ముందుగా క్షమాపణ చెప్పి పర్యటించాలని డిమాండ్ చేశారు.

స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు అండర్-17,19 జట్లు పయనం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

విజయనగరం స్కూల్ గేమ్స్ బాడ్మింటన్ అండర్-17,19 జట్లు బయలు దేరాయని స్కూల్ గేమ్స్ ,కాలేజ్ గేమ్స్ కార్యదర్శులు ఎల్ వి రమణ, కృష్ణ తెలిపారు. ఈ పోటీలు వైఎస్ఆర్ కడప జిల్లా ప్రొద్దుటూరులో ఈనెల 21 నుండి 23 వరకు జరుగుతాయన్నారు. ఈ జట్లకు కోచ్ మేనేజర్లుగా ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు, డిఎస్ఎ బ్యాడ్మింటన్ కోచ్ జి. శ్రీనివాసరావు ,స్పార్టాన్ బ్యాడ్మింటన్ స్టేడియమ్ కోచ్ అర్.మొహన్ రాజ్ లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. టీమ్‌లు విజయంతో రావాలని జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎన్. వెంకట నాయుడు, కె.సన్యాసినాయుడు , ఉపాధ్యాయులు సత్యారావు,సుధాకర్, నాని ఆకాంక్షించారు.

ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం చేస్తే చర్యలు

వంగర : రైతుల నుంచి ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని వ్యవసాయ శాఖ జెడి వి.టి రామారావు అన్నారు. విఎఎడిఇఒ, కస్టోడియన్ అధికారులతో వంగర మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మండలంలో గ్రామ సచివాలయాల్లో ఇప్పటివరకు ఎంత మేర కొనుగోలు చేశారన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఎఫ్‌టిఒ, ట్రక్ సీట్‌లలో జాప్యం జరిగినట్లు గుర్తించిన ఆయన ఎక్కడ కూడా నిర్లక్ష్యం చేయకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలని సిబ్బందికి ఆదేశించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో 510 రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేపడుతున్నట్లు తెలిపారు. రైతు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. ఏదైనా సమస్య ఉంటే రైతు భరోసా కేంద్రాలను సంప్రదించాలని అన్నారు. ఈ సమావేశంలో ఏడి కె.చంద్రరావు, డిప్యూటీ తహశీల్దార్ బి సుందర్రావు, ఎంపిడిఒ బాస శంకరరావు, ఇంచార్జ్ వ్యవసాయ అధికారి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

మెంటాడ : ప్రజా సమస్యల పరిష్కారానికి సచివాలయ సిబ్బంది కృషి చేయాలని ఎంపిపి రెడ్డి సన్యాసినాయుడు అన్నారు. మండలంలోని మీసాలపేట సచివాలయంలో సిబ్బంది, గ్రామస్తులతో ఆయన మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేటట్లు చూడాలన్నారు. ఆ దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు విధులకు సక్రమంగా వస్తున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి సారికి ఈశ్వరరావు, గ్రామ సర్పంచ్ మహంతి రామనాయుడు, చింతలవలస సర్పంచ్ కలిశెట్టి సూర్యనారాయణ, గ్రామ కార్యదర్శి లక్ష్మణ్, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలు పరిశీలన

నెల్లిమర్ల : నగర పంచాయతీలో 8 సచివాలయాల పరిధిలో వివిధ కేంద్రాలలో చిట్టి గురువులు నూతన అక్షరాస్యత తుది పరీక్ష మంగళవారం నిర్వహించారు. సచివాలయం-7 కు సంబంధించిన అభ్యాసకులకు గాంధీ నగర్ కాలనీ ఎంపిపి స్కూల్‌లో నిర్వహించిన పరీక్షా కేంద్రానికి జిల్లా వయోజన విద్య ఉప సంచాలకులు కోట్ల సుగుణాకరరావు, నగర పంచాయతీ కమిషనర్ పి. బాలాజీ ప్రసాద్, ఎంఇఒ అంబళ్ల కృష్ణారావు, ఎంఎల్‌ఒ ఆల్తి మురళీ కృష్ణ, మెప్మా సిఎంఎం డి.గోవింద రావు సందర్శించారు. ఈ సందర్భంగా చిట్టి గురువులు నూతన అక్షరాస్యత కార్యక్రమం విజయవంతం చేసిన సచివాలయ సిబ్బంది, వాలంటీర్లకు, అభ్యాసకులకు అధికారులు, మెప్మా సిబ్బందికి వయోజనవిద్య ఉప సంచాలకులు కోట్ల సుగుణాకర రావు, కమిషనర్ బాలాజీ ప్రసాద్ ధన్య వాదాలు తెలిపారు.

విద్యార్థులకు రక్త పరీక్షలు

వేపాడ : బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో మంగళవారం స్థానిక పిహెచ్‌సి వైద్యులు రాజు, ధరణి విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా 206 మంది విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించి కావాల్సిన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థుల ఎత్తు, బరువులను లెక్కించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్, ఎఎన్‌ఎం, సిబ్బందితో పాటు పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'లెండీ'లో ప్రారంభమైన శిక్షణ

డెంకాడ : జొన్నాడ లెండి ఇంజినీరింగ్ కళాశాలలో 'రీసెంట్ అడ్వాన్స్‌మెంట్స్ ఇన్ పవర్ ఎలక్ట్రానిక్స్ అండ్ డ్రైవ్స్ ఫర్ ద ఇంటిగ్రిటన్స్ ఆఫ్ ఫ్యూచర్ ఎనర్జీ సోర్సెస్' అనే అంశంపై ఆరు రోజులు పాటు జరిగే ఆన్‌లైన్‌లో శిక్షణ కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. ఇందులో భాగంగా ఐఐటి పాట్నా అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రంజన్ కుమార్ బెహరా మాట్లాడుతూ పవర్ ఎలక్ట్రానిక్స్, డ్రైవ్స్ లో నూతన ఆవిష్కరణలు వస్తాయని అందుకు ధీటుగా ఎలక్ట్రికల్ ఇంజనీర్లు తయారవ్వాలని సూచించారు.

ప్రజలకు అండగా జన సేన : మాధవి

సమావేశంలో మాట్లాడుతున్న లోకం మాధవి

నెల్లిమర్ల : జనసేన పార్టీ ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని ఆపార్టీ నియోజకవర్గ నాయకులు లోకం మాధవి అన్నారు. మంగళవారం ఆమె ఆల్తిపాలెం గ్రామాన్ని సందర్శించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయానికి 100 బస్తాల సిమెంట్, లారీ ఇసుక, లారీ పిక్క వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ పార్టీ సమస్యలపై పోరాటం చేస్తుందన్నారు. ఏ అవసరమొచ్చినా పార్టీ తరపున సహాయం చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు కరిమజ్జి గోవింద పాల్గొన్నారు.

రజకులను ఒకే జాబితాలో ఉంచాలి

మెంటాడ : దేశ వ్యాప్తంగా రజకులను ఒకే జాబితాలో ఉంచాలని రాష్ట్ర రజక సంఘం అధ్యక్షులు ఎలిగాపు విజయలక్ష్మి అన్నారు. మండల రజక సంఘం అధ్యక్షుడు పొట్నూరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 17 రాష్ట్రాల్లో రజకులు ఎస్‌సిల జాబితాలో ఉన్నారని మిగిలిన వారంతా బిసిలుగా ఉన్నారని అందరినీ ఒకే జాబితాలో చేర్చాలని కోరారు. మండల కేంద్రంలో కమ్యూనిటీ బిల్డింగ్ కోసం స్థలం కేటాయించాలని కోరారు. 50 సంవత్సరాలు దాటిన రజకులకు పింఛన్ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రజక సంఘం ప్రతినిధులు కందివలస రాము, మెడిధ సన్యాసి, మలిపల్లి దేముడు, జాన్నడ సన్యాసప్పడు, సోములు పాల్గొన్నారు.

వైసిపి మండల నాయకుడు మృతి

గరివిడి : మండలంలో అర్థమూరు గ్రామానికి చెందిన మాజీ ఆర్‌ఇసిఎస్ చైర్మన్, మండల వైసిపి నాయకుడు పొన్నడ వెంకటరమణ సోమవారం అర్ధరాత్రి మృతి చెందారు. ఈయన గత కొన్ని నెలలుగా క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఆర్‌ఇసిఎస్ చైర్మన్ గాను, సర్పంచ్ గాను, ఎంపిటిసి గాను, పలు నామినేటెడ్ పదవుల్లో కొనసాగారు. మండల రాజకీయంలో తనకంటూ ప్రత్యేక స్థానం ఏర్పరచుకున్నారు. ఆయన పార్థివ దేహానికి రాష్ట్ర విద్య శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జెడ్‌పిటిసి వాకాడ శ్రీనివాసరావు తదితరులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

సమస్యలు పరిష్కరించాలని నిరసన

శృంగవరపుకోట: ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఎర్ర బ్యాడ్జీలు ధరించి ఉద్యోగుల మంగళవారం స్థానిక ఆర్‌టిసి డిపో వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఎపి పిటిడి ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జిఎస్ రాజు, డిపో సెక్రెటరీ కె. కోటేశ్వరరావులు మాట్లాడుతూ ఆర్‌టిసి ఉద్యోగులకు అలవెన్సులు, ఒటిలు, సిక్‌లో ఉన్నవారికి జీతాలు ఇవ్వాలన్నారు. సుమారు 2 వేల మంది పదోన్నతి ఉద్యోగులకు పిఆర్‌సి అమలు చేయాలని డిమాండ్ చేశారు.

పలు క్రీడలకు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి - నెల్లిమర్ల

దక్షిణ భారత ఇంటర్ యునివర్సిటీ ఛాంపియన్ షిప్ కబడ్డీ పోటీలకు నెల్లిమర్ల క్రీడాకారులు ఎంపికయ్యారు. మంగళ వారం నెల్లిమర్ల గ్రౌండ్‌లో కబడ్డీ కోచ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల రిటైర్డ్ పీడీ బొమ్మన రామారావు వివరాలను వెల్లడించారు. నెల్లిమర్ల నగర పంచాయతీకి చెందిన తాడ్డి లావణ్య, సోమాదుల భాను, గుర్రాల దేవి, గుర్రాల భువన ఈ పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఈ నెల 21నుంచి 24వరకు చెన్నై ఎఎంఇటి యూనివర్సిటీలో జరగనున్న ఈ పోటీల్లో ఆంధ్ర యూనివర్సిటీ కబడ్డీ జట్టు తరపున వీరు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. ఆంధ్ర యూనివర్సిటీ కబడ్డీ జట్టుకి ఎంపికవడం పట్ల జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర్ కౌశిక్, కార్యదర్శి కాళ్ళ సూరిబాబు, నెల్లిమర్ల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు బోని సూర్యనారాయణ, నగర పంచాయతీ పెద్దలు, సీనియర్ క్రీడాకారులు అభినందించారు.

నెల్లిమర్ల: ఎంపికైన క్రీడాకారులతో కోచ్ బొమ్మన రామారావు

రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక

శృంగవరపుకోట: పట్టణంలోని ఫ్రెండ్స్ రిక్రియేషన్ క్లబ్ క్రీడామైదానంలో సాధనచేస్తున్న ఫ్రెండ్స్ బ్యాడ్మింటన్ అకాడమీకి చెందిన క్రీడాకారులు అండర్-14 ,17, 19 స్కూల్ గేమ్స్ రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యారని చీఫ్ కోచ్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు మంగళవారం తెలిపారు. ఎంపికయిన క్రీడాకారులు భరినకాన హారిక, పంపాన మౌనిక, మహాలక్ష్మి, చరణ్ తేజ, పి.సుమన్‌లను ఫ్రెండ్స్ రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ ఎస్.వి.సత్యశేఖర్, ఆనల రమేష్, ఆనల మోహన్ అభినందిస్తూ రాష్ట్రస్థాయిలో విజయదుందుభి మోగించాలని ఆకాంక్షించారు. వీరికి చక్కటి తర్ఫీదునిచ్చిన చీఫ్ కోచ్ పొట్నూరు శ్రీరాములును, మహమ్మద్ అస్లాం, కె .సురేష్‌లను అభినందించారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 21 నుంచి 23 వరకు కడప జిల్లా, ప్రొద్దుటూరులో జరగబోవు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు.

శ్రీ రామ్ కాలేజ్ విద్యార్థులు ప్రతిభ

గరివిడి: రాష్ట్ర స్థాయి అండర్ 19స్కూల్ గేమ్స్‌లో భాగంగా వాలీబాల్, త్రో బాల్ పోటీలకు శ్రీ రామ్ జూనియర్ కాలేజీ విద్యార్థులు ఎంపికయ్యారుఉ. విజయనగరంలో ఈ నెల 18,19న రాజీవ్ స్టేడియంలో జరిగిన స్కూల్ గేమ్స్ అండర్ 19 పోటీలలో వాలీబాల్‌లో ఎమ్. భవాని, గణేష్, కూర్మారావు, అఖిల్, త్రో బాల్ లో రామకృష్ణ, శైలజ, రాములమ్మ ప్రతిభను కనబరిచి విశాఖలో 22 నుండి 28 వరకు జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను కళాశాల సెక్రటరీ కమలాకర్, అడ్వైసర్ బి. రవి, ప్రిన్సిపాల్ మజ్జి భాస్కరరావు, విద్యార్థుల తల్లిదండ్రులు మంగళవారం అభినందించారు.

సిఎం పుట్టిన రోజు సందర్భంగా క్రీడా పోటీలు

ప్రజాశక్తి- వేపాడ

సిఎం జగన్మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడకలను పురష్కరించుకుని మంగళవారం ఎంపిపి డి. సత్యవంతుడ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సేనాపతి అప్పలనాయుడు, వైస్ ఎంపిపి అడపా ఈశ్వర్ రావు, గ్రామ సర్పంచ్ మెలిపాక అర్జున్ అమ్మ, ఎంపిటిసి గాడి గంగ తల్లి, వల్లంపూడి ఎంపిటిసి లక్ష్మి, నాయకులు రుద్ర వెంకటరావు, కొత్తవలస మార్కెట్ కమిటీ చైర్మన్ మూకల కస్తూరి, జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు ఎం. సత్యనారాయణ, డి. వెంకటరమణ, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రధానం

రామభద్రపురం: సిఎం పుట్టినరోజు వేడుకలను పురష్కరించుకుని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

వేపాడ: మొక్కలు నాటుతున్న ఎంపిపి సత్యవంతుడు, తదితరులు

విద్యార్థులకు కబడ్డీ, లాంగ్ జంప్, హై జంప్, క్రీడ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు చేతులు మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చొక్కాపు లక్ష్మణరావు, నాయకులు అప్పికొండ నిర్మల, చింతల సింహాచలం, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

డెంకాడ: సిఎం జగన్మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను పురష్కరించుకుని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పరిధిలో ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు మొక్కలు నాటారు. అనంతరం ఆటలు పోటీలు నిర్వహించి విజేతలక ఆయన చేతులు మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బంటుపల్లి వాసుదేవరావు, పిఎసిఎస్ అధ్యక్షులు రొంగలి కనక సింహాచలం, పూసపాటి రేగ ఎంపిపి మహంతి కల్యాణి, జెడ్‌పిటిసి మహంతి సీతాలక్ష్మీ, మండల పార్టీ ప్రెసిడెంట్ పతివాడ అప్పలనాయుడు, వైస్ ఎంపిపిలు, సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు..

నెల్లిమర్ల: ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఎమ్మెల్సీ డాక్టర్ పి.వి.వి సూర్య నారాయణ రాజు పిలుపునిచ్చారు. మంగళ వారం సిఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా సతివాడలో ఆయన మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అంబళ్ల సుధారాణి, సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు సలహా మండలి సభ్యులు అంబళ్ళ శ్రీ రాములు నాయుడు, జెడ్‌పిటిసి గదల సన్యాసి నాయుడు, వైస్ ఎంపిపి

డెంకాడ: విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే

సారికి వైకుంఠం నాయుడు, మొయిద పిఎసిఎస్ అధ్యక్షులు అట్టాడ కనకరావు, సర్పంచ్ రేవళ్ళ శ్రీనివాసరావు, ఎంపిటిసి సత్యనారాయణ, అధికారులు పాల్గొన్నారు.

శృంగవరపుకోట : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా పట్టణంలోని హై స్కూల్ క్రీడా మైదానంలో వాలీబాల్ టోర్నమెంటును ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి జన్మదినాన్ని రాష్ట్ర ప్రజలందరూ పండగల నిర్వహించుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి, స్టేట్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, వైస్ ఎంపిపి పినిశెట్టి వెంకటరమణ, పోతానపల్లి వెంకటరావు, బుగతా వేంకటేశ్వరరావు, షేక్ రెహమాన్, మోపాడ కుమార్, ఎఎంసి డైరెక్టర్ డి. పార్వతీ, పుణ్యగిరి ట్రస్టు చైర్మన్ పి. రామకృష్ణ, వైసిపి నాయకులు, సర్పంచులు, ఎంపిటిసిలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను దోచుకుంటున్న ప్రభుత్వం

శృంగవరపుకోట : సంక్షేమం పేరు చెప్పి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను దోచుకుంటుందని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆరోపించారు. మండలంలోని గోపాలపల్లి, సీతారాంపురం గ్రామాలలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు జిఎస్.నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందకు తీసుకెళ్లారు. అనంతరం గ్రామాల్లో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ సంక్షేమం పేరు చెప్పి ప్రభుత్వం ప్రజలను దోచుకొని, రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసిందని విమర్శించారు. పెరిగిన నిత్యవసర వస్తువులు ధరలు, విద్యుత్ చార్జీలు, ఆర్‌టిసి మోతలతో సామాన్య, పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏదైనా సమస్య ఉంటే 91-92612 92612 ఫోన్ నెంబర్‌కు మిస్డ్ కాల్ చేస్తే సమస్య పార్టీ అధిష్టానానికి వెళ్లినట్టుగా తెలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రెడ్డి వెంకన్న, నాయకులు రాయవరపు చంద్రశేఖర్, నానిగిరి రమణాజీ, కనిశెట్టి ఈశ్వరరావు, డోకుల అచ్చం నాయుడు, మిడతాన త్రినాథరావు, లగుడు తిరుపతి, చెప్పా శ్రీనివాస రావు, వి. శివరామకృష్ణ, కృష్ణవేణి, ఎస్. రామనాయుడు, బి.రామలింగం, జి.నాగరాజు, ఇ.సన్యాసప్పుడు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

ఘనంగా శివరామకృష్ణ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి- బొండపల్లి

టిడిపి కార్య నిర్వాక కార్యదర్శి కరణం శివరామకృష్ణ జన్మదిన వేడుకలు మంగళవారం బొండపల్లి నాయుడు ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. విజయనగరం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి అదితి గజపతి, సాలూరు మాజీ ఎమ్మెల్యే ఆర్పి బంజ్ దేవ్, పార్టీ నాయకులు, అభిమానులు ఆధ్వర్యంలో శివరామకృష్ణ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి గజపతినగరం, బొండపల్లి, గంట్యాడ, దత్తిరాజేరు, జామి మండలాలకు చెందిన టిడిపి అభిమానులు, నాయకులు పెద్ద ఎత్తున హాజరై ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు లెంక రామలక్ష్మి, లెంక పద్మావతి, రుంకాన అరుణ, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు వెన్ని అప్పలరాజు, నాయకులు మిత్తిరెడ్డి ఈశ్వరరావు, మిత్తిరెడ్డి వెంకటరమణ, పైల శ్రీనివాసరావు, ఇల్లాపు కృష్ణ, లెంక సత్యనారాయణ, లెంక చిన్నమనాయుడు, రెడ్డి పైడి బాబు, కర్రి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

శివరామకృష్ణకు కేక్ తినిపిస్తున్న అధితి గజపతి

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి- బొబ్బిలి

రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా అత్యంత పారదర్శకంగా ధాన్యం కొనుగోలు చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. మంగళ వారం గొల్లపల్లి గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో గ్రామ రైతు భరోసా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి అవసరాలను గుర్తించి రైతులు అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వం లక్ష్యమన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు 21 రోజులలోపు వారి ఖాతాల్లో డబ్బులు నేరుగా జమ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీ కృష్ణారావు, అగ్రికల్చర్ ఏడి శ్యామ్ సుందర్రావు డిటి సాయి కృష్ణ, సబ్ డివిజన్ కోఆపరేటివ్ ఆఫీసర్ రామకృష్ణ, తేర్లి సత్యారావు, దమ్మ అప్పారావు, తుట్ట తిరుపతి, మండల జనర్ధనరావు, వైసిపి కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు, రైతులు ం పాల్గొన్నారు.

బొబ్బిలి: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంబంగి

సంక్షేమ పథకాలతో ప్రజలు సంతృప్తి

రామభద్రపురం : ఈ మూడేళ్ల పాలనలో ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ప్రజలు సంతృప్తి చెందారని ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు అన్నారు. మంగళవారం నాయుడువలస సచివాలయ పరిధిలో గల కొండ పాలవలస గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎంపిపి చొక్కాపు లక్ష్మణరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా? అని అడిగి తెలుసుకున్నారు. సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాలనాయుడు, వైస్ ఎంపిపి బెల్లాన ప్రసాద్, నాయకులు అప్పికొండ నిర్మల, సర్పంచ్ నడిమింటి లక్ష్మీ, ఉప సర్పంచ్ లెంక శ్రీను, ఎంపిడిఒ రమామణి, నాయకులు రామకృష్ణ, లెంక శ్రీను, చింతల సింహాచలం, ఏకనాధ్, బాలకృష్ణ, ప్రభుత్వ అధికారులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎపిడబ్ల్యుజెఎఫ్ కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి- గరివిడి

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) చీపురుపల్లి నియోజకవర్గ అధ్యక్షుడిగా బలగ రామారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ సంఘం సమావేశం గరివిడి మండలంలో మంగళవారం ఉదయం జెడ్‌పిటిసి వాకాడ శ్రీనివాసరావు షాపింగ్ కాంప్లెక్స్‌లో జరిగింది. ఈ సమావేశానికి ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు రమేష్ నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల బలోపేతానికి ఫెడరేషన్ ఎల్లప్పుడూ పని చేస్తోందన్నారు. కరోనా కారణంగా గత రెండేళ్ల నుండి సమావేశాలు ఏర్పాటు చేయలేకపోయామని అన్నారు. అయినప్పటికీ జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేసామన్నారు. ఈ సందర్భంగా చీపురుపల్లి నియోజకవర్గ నూతన కమిటీని రమేష్ నాయుడు ప్రకటించారు. నూతన కమిటీలో అధ్యక్షుడిగా బలగ రామారావు (ఆంధ్రప్రభ), కార్యదర్శిగా గుర్ల మండలం నుండి ఎం. రామారావు (ప్రజాశక్తి), ఉపాధ్యక్షులుగా గరివిడికి చెందిన కె సత్యనారాయణ (ఆంధ్రజ్యోతి), ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన సిహెచ్ పవన్, కోశాధికారిగా మెరకముడిదాం మండలానికి చెందిన బూటు శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులుగా ఎస్ శ్రీను (ఎన్‌టివి), సిహెచ్ సూర్యనారాయణ, (ఆంధ్రజ్యోతి), లెంక సూర్యనారాయణ (విశాలాంధ్ర), ఎం. శంకరరావు (ప్రజాశక్తి) లు ఎన్నుకున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రమేష్ నాయుడు

అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన రామారావులు

జనరల్ నోటీసు
మహారాజశ్రీ బొబ్బిలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కమ్ ఫస్ట్ క్లాసు మేజిస్ట్రేట్ వారి కోర్టు బొబ్బిలి
M.C. 33/2019
Between :
Smt. ఇనపకుర్తి భారతి వగైరాలు... పిటీషనర్లు
And:
ఇనపకుర్తి గౌరీశంకర్@ 35, S/o పోలయ్య, గొల్లవీధి, చినకాద గ్రామం, దత్తి రాజేరు మండలం, విజయనగరం జిల్లా. ...రెస్పాండెంటు
పై నెంబరు మనోవర్తి కేసులను ఇందలి రెస్పాండెంట్‌కు, ఎన్నిసార్లు కోర్టునోటీసులు పంపినప్పటికీ, తప్పించుకొని తిరుగుతున్నందున ఈ పేపరు నోటీసు వేయించడమైనది. సదరు కేసు **తే 29-12-2022దీ**న ఖుద్దున గాని, వకీలు ద్వారాగాని పై కోర్టులో **ఉదయం 10-30 గంII**లకు హాజరు కావలెను. లేని యెడల మీ పరోక్షమున అందుబాటులో ఉన్న సాక్ష్యధారాలకు తీర్పుచెప్పబడును.
కోర్టు వారి ఆర్డరుతో
అమరాపు రామకృష్ణ
పిటీషనర్లు తరుపున అడ్వకేట్,
బొబ్బిలి
సెల్ :6303786019, 9491768409

మహారాజశ్రీ గజపతినగరం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు
O.S. 17/21
Between :
సవల రాంబాబు ....వాది
And:
బుద్దరాజు నారాయణ కృష్ణవర్మ మరియొకరు
.....ప్రతివాదులు
నోటీసు
పై దావాలోని రెండవ ప్రతివాది అయిన బుద్దరాజు లేటు లక్ష్మీనరశింహరాజు గారి భార్య అంజనిపై వాది దాఖలు చేసిన దావా వాయిదా **ఈ నెల 30వ తేది అనగా తేది 30-12-2022న** వాయిదా అయి ఉన్నది. కావున సదరు వాయిదా రోజున కోర్టులో **ఉదయం 10గంటల**కు స్వయంగా కాని, మీ తరపున న్యాయవాది ద్వారా కాని హాజరై మీ వాదనను తెలియచేయవలెనని కోర్టువారు ఉత్తర్వులు జారీ చేసినారు. లేని యెడల మీకు పరోక్షముగా దావా తీర్మానించబడును.
కూరెళ్ళ నాగభూషణరావు
పొట్నూరు శ్రీను
న్యాయవాదులు,
తేది: 20-12-2022 గజపతినగరం

In the Honorable Court of the Junior Civil Judge Gajapathinagaram
EP 37/2019 OS 13/2018
Between :
Podipireddy Kannam Naidu ... DHR
And:
Reddy Somulu and Another ... JDR's

JDR No 2: Reddy Satyam S/o Somulu, Pedamedapalli Village, Mentada Mandal, Vizianagaram Dist
Whereas you have failed to satisfy a decree passed against you on the 10th day of December 2018 in suit no 13/2018 infavour of Podireddy Kannam Naidu for Rs.1,52,150/-, it is ordered that you, the said Reddy Satyam, be, and you are here-by, prohibited and restrained, until the fur-ther orders of this court, from transferring or charging the property specified in the schedule hereunto annexed, by sale, gift or otherwise, and that all persons be, and that they are here by, prohibited from receiving the same by purchase, gift or otherwise.
It is also ordered that you should attend the court on the 30th day of December 2022 at 10 .30 AM, to take notice of the date fixed for settling the terms of the proclamation of sale.
SCHEDULE
District: Vizianagaram, Mandal: Mentada, Village: Pedamedapalli, Nature of Property: Wet and Dry land, Item no.1 Pattano.92,Syno.60/9, Ext Ac 0.29 Cents wet land, bounded by,
East: Wet land of Reddy Simhachalam,South: Wet land Reddy Satyam: West: Wet land of Kollu Applanaidu,North: Wet land of Reddy Simhachalam.
Item no.2 Pattano.92,Syno.92/3,Ext Ac 0.15 Cents Dry land, bounded by:
East: Mango tope of Kolli Appla Naidu,South: Mango Tope of Reddy Gangu Naidu : West:Rasta North Threshing Floor of Vaddi Sitayya.
Item no.3 Pattano.92,Syno.92/9, Ext Ac 0.86 Cents Dry land, bounded by:
East: Channel,South: Dry land of Reddy Appla Swami West:Rasta, North: Mango Reddi Chilakamma and others
Dt.18-12-2022
Gajapathinagaram
T.Devudu
Advocate for DHR
Gajapathinagaram

IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE AT VIZIANAGARAM
I.P. NO. 6/2022
Between:
1. Pilla Kannaji Rao
2. Pilla Nagaratna Kumari ...Petitioners
A N D:
1. Theddu Anuradha and 19 others
…Respondents
NOTICE TO RESPONDENT NO 1 TO 20
Hearing date: 27-12-2022.
1. Theddu Anuradha, wife of Appala Satyam, aged about 45 years, resident of Dasarivanipalem Village, near Ramalayam Temple, Tummikapalli Village, Gajapathinagaram Mandal, Vizianagaram District. Ph: 8309180893, 8367360893.
2. Gurajada Venkatesh, son of Rama Rao, aged about 30 years, resident of Mangala Veedhi, Sabbavaram Road, Kothavalasa Village and Mandal, Vizianagaram District, Ph: 9701226143, 9885021226.
3. Salapurapu Durga Prasad, Son of Surya Chandra Rao, aged about 30 years, resident of Opposite BSNL office, beside Sri Bhagavathi cloth shop, Vizianagaram Road, Kothavalasa Village and Mandal, Vizianagaram District, Ph: 8143409704, 8121417782.
4. Siripurapu Shekar, Son of late Simhachalam, aged about 30 years, resi-dent of Mangala Veedhi, Sabbavaram Road, Kothavalasa Village and Mandal, Vizianagaram District, Ph: 8309843607, 9989546683.
5. Bala Kusuma Kumari, daughter of Priyatam Singh, aged about 45 years, res-ident of Rajeevnagar Colony, behind High School, Kothavalasa Village and Mandal, Vizinagaram District, Ph: 9398766115.
6. Gorapalli Appala Swamy, son of Gurunaidu, aged 48 years, resident of Gorapallivari Veedhi, near Sriramulavari Temple, Visakhapatnam Road, Kothavalasa Village and Mandal, Vizianagaram District, Ph: 7396611054, 9573764665.
7. Yerra Suribabu, son of Maha Lakshmi Babu, aged about 50 years, resident of Sri Maridimambha Temple Street, near Vunnatha Pradamika Patashala, Visakhapatnam Road, Kothavalasa Village and Mandal, Vizianagaram District, Ph: 8919863042.
8. Gummadibabu Rajendra Prasad, son of Satya Rao, aged about 44 years, resi-dent of Near Current Office, beside Sri Vidya Vikas School, Visakhapatnam Road, Kothavalasa Village nd Mandal, Vizianagaram District, Ph: 7981459515, 8186026622.
9. Pulapa Venu Gopal, son of Prasada Rao, aged about 33 years, resident of Mangalapalem, Beside Sriraja Theater, Visakhapatnam Road, Kothavalasa Village and Mandal, Vizianagaram District, Ph: 9494681786.
10. Yedla Naidu, son of not known, aged about 48 years, Railway Quarters, near Doctor Gargi Devi Hospital, Visakhapatnam Road, Kothavalasa Village and Mandal, Vizianagaram District, Ph: 9441712463, 7386333675.
11. Nirvani Niranjandas, Son of not known, aged 48 years, resident of Murkali Mansion Apartment, Opposite Police Station, Vizianagaram Road, Kothavalasa Village and Mandal, Vizianagaram District, Ph: 6300908124, 9440852433.
12. Tammineni Anuradha, wife of not known, aged about 45 years, resident of Teachers Layout, Nalla Quarry, Adharsh Nagar, Near Sri Sai Baba Temple, Pulagavanipalem Road, Pendurthi Village and Mandal, Visakhapatnam District, Ph: 7995263267.
13. Sayyapuraju Srihari Raju, son of not known, aged about 70 years, resi-dent of Sri Surya Lodge, Vizianagaram Road, Kothavalasa Village and Mandal, Vizianagaram District, Ph: 9440270443, 9398300689.
14. Patnaik Mahesh, son of not known, aged about 35 years, resident of Vasantha Vihar Appartment Street, near Sri Raja Theater, Visakhapatnam Road, Mangalapalem, Kothavalasa Village and Mandal, Vizianagaram District, Ph: 9182369604, 9052366516.
15. Pasupuleti Vinay Kumar, son of not known, aged about 50 years, resi-dent of Vasantha Vihar Appartment Street, Opposite Wine Shop, beside Sridevitalli Temple, Visakhapatnam Road, Mangalapalem, Kothavalasa Village and Mandal, Vizianagaram District, Ph: 8309850488
16. Darisi Bharat, son of late Satyanarayana, aged about 50 years, res-ident of Private Finance Office, Narsipatnam Town, Visakhapatnam District, Ph: 9247440404, 7306829591.
17. Gouripatnam Srinu, son of not known, aged about 39 years, resident of AYS News Office, Shivaji Nagar, Behind High School Street, Vizianagaram Road, Kothavalasa Village and Mandal, Vizianagaram District, Ph: 8978544889, 9490534889.
18. R. Raghava Reddy, son of Vera Venkata Raghava Reddy, aged about 38 years, resident of Murkali Mansion Apartment, Opposite Police Station, Vizinagaram Road, Kothavalasa Village and Mandal, Vizianagaram District, Ph: 9989857578.
19. Vinnakota Satish Kumar, son of Butchulu garu, aged about 52 years, resident of Satish Medical Stores, beside Old hospital of Sri Gargi Devi, Sabbavaram Road, Kothavalasa Village and Mandal, Vizianagaram District, Ph: 9030969452.
20. Rayadu Satyavathi, wife Rayadu Ramana, aged about 51 years, resident of Sc Colony, Yethapeta Santha Market, Kothavalasa Village and Mandal, Vizianagaram District, Ph: 9676365203, 9390056915.
ఇందుమూలముగా పైన తెలిపిన ప్రతివాదులందరికి తెలియజేయునది ఏమనగా విజయనగరం జిల్లా, కొత్తవలస మండలం, కొత్తవలస గ్రామకాపురస్తులు లేటు పిల్లా సత్యన్నారాయణ గారి కుమారుడు పిల్లా కన్నాజీరావు మరియు పిల్లా కన్నాజీరావు గారి భార్య పిల్లా నాగ రత్నకుమారి గారు తమకున్న అప్పులు చెల్లించ శక్తి లేనివారనని తీర్పు చేయమని మరియు పైన తెలిపిన ప్రతివాదుల నుండి రక్షణ కల్పించమని శ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, విజయనగరంలో I.P.No.6/2022 పిటిషన్ దాఖలు చేసియున్నారు. కావున ఎవరికైనను ఎటువంటి అభ్యంతరములు, ఆక్షేపణలు వున్న యెడల స్వయముగా గాని లేదా వకీలు గారి ద్వారా గాని **తే27-12-2022 దిన ఉదయం గంII10-30 నిII** పైన తెలిపిన కోర్టులో హాజరు కావలెనని, లేని పక్షంలో శ్రీ కోర్టువారు పరోక్షంగా తీర్మానించడమగునని ఈ పత్రిక ప్రకటన ద్వారా నోటీసుగా తెలియజేయుచున్నాము.
CH. PRAVEEN RAJU
ADVOCATE,
Narayanam Residency,
Balaji Nagar, VIZIANAGARAM
Mobile No. 9966896047.